# పేకాట స్థావరం పై పోలీసులు మెరుపు దాడి 91,000 నగదు స్వాధీనం

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాదు (శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా పెదవేగి మండలంలోని భోగాపురం గ్రామంలో పేకాట స్థావరంపై దాడి చేసి 10 మంది అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 91,000 నగదును నగదు స్వాధీనం చేసుకొన్న పెదవేగి సీఐ శ్రీ సిహెచ్. రాజశేఖర్ జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ నూజివీడు డిఎస్పి శ్రీ కె వి వి ఎన్ వి ప్రసాద్ ఆదేశాల మేరకు, అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించేందుకు చేపట్టిన చర్యల భాగంగా పెదవేగి సీఐ శ్రీ సిహెచ్. రాజశేఖర్ కి రాబడిన సమాచారం పై పోలీసులు పెదవేగి మండలంలోని భోగాపురం గ్రామములో పేకాట స్థావరంపై అకస్మాత్తుగా దాడి నిర్వహించారు.ఈ దాడిలో 10 మంది పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి మొత్తం రూ. 91,000 నగదును స్వాధీనం చేసుకొని సదరు సంఘటనపై పెదవేగి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినారు.ఈ సందర్భంగా పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్. రాజశేఖర్ గారు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలు నివారణ కొరకు మారుమూల ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు, పేకాట కోడి పందాలు ప్రజల జీవితాలపై దుష్ఫలితాలు కలిగిస్తాయి అని, మద్యం అక్రమ రవాణా వంటి కార్యకలాపాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారు. ఎవరు ఈ తరహా చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడినా, వారిపై కఠిన చర్యలు తప్పవు. గ్రామీణ ప్రజలు తమ భవిష్యత్తును నాశనం చేసే ఇటువంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలి అని, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించే వారి యొక్క సమాచారాన్ని డయల్ 112 ఈ కు గాని దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలని సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా పెదవేగి ఇన్స్పెక్టర్ గారు తెలియ చేసినారు

## బడుగు వర్గాల అభ్యున్నతికి కాన్సిరాం చేసిన సేవ మరవలేనిది బైనేని శ్రీనివాసరాజు

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజూనేయులు(శుభోదయం న్యూస్):



ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అభ్యున్నతికి కాన్సిరాం చేసిన సేవలు మరువలేని బిఎస్పి నియోజవర్గ ఇన్చార్జ్ బైనేని శ్రీనివాసరాజు అన్నారు గురువారం కాన్సిరాం 19వ వర్ధంతి సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు అనంతరం బైనేని శ్రీనివాసరాజు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ కుల నిర్మూలన పుస్తకాన్ని ఒకేరోజు రాత్రి మూడుసార్లు చదివి ప్రభావితుడై తన ఉద్యోగానికి రాజీనామా చేసి అంబేద్కర్ కలలుగన్న బహుజన రాజ్యాధికారాన్ని చేపట్టాలని తద్వారా దేశంలో అత్యధిక సంఘ గల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల స్వాతంత్ర పొలాలు అందించాలని తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నతు డు కాన్సిరాం కొనియాడారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రాధాకృష్ణ , ఉపాధ్యక్షురాలు జామిని పట్టణ ఇన్చార్జ్ విల్సన్ బాబు ఉపాధ్యక్షురాలు సాజిత బేగం నియోజకవర్గ మహిళా కన్వీనర్ నాగవేణి పాల్గొన్నారు

## ప్రయాణికులు అందరూ ఈ సదావకాశాన్ని ఉపయోగించుకోండి

శాసన సభ్యులు

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా చింతలపూడి మండలం లో రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఆర్టీసీ మరియు ప్రైవేట్ బస్సులు మినీ బస్టాండ్ వద్ద నిలుపుదల చేయాలి ట్రాన్స్పోర్ట్ మరియు పోలీస్ అధికారులను ఆదేశించిన శాసనసభ్యులు రోషన్ కుమార్ ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆదేశాలతో రంగంలో దిగిన పోలీస్ అధికారులు మినీ బస్టాండ్ వద్ద ఆర్టీసీ బస్సులను నిలుపుదల చేసి ప్రయాణికులను ఎక్కే విధంగా కల్పించారు. ఇప్పటివరకు నిలువ నీడ లేకుండా ఎండకు ఎండుతూ వర్షానికి తడుస్తూ ప్రయాణికులు రోడ్డు ప్రక్క ఉన్న దుకాణాలలో తలదాచుకున్న దుస్థితి నుండి ప్రశాంతంగా బస్సు షెల్టర్ లో కూర్చునే అవకాశం కలిగిందని ఎమ్మెల్యే రేషన్ కుమార్ తీసుకున్న చర్యలు పట్ల పలువురు అభినందిస్తున్నారు.

## అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేస్తాం రాష్ట్రీయ పోషణ మాస ఉత్సవాలులో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు(శుభోదయం న్యూస్):





అంగన్వాడీ కేంద్రాల పరిధిలో 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలతో కలిసి స్థూలకాయం నివారణ చెక్కర నూనెల వినియోగం,ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడం బాల్య దశ సంరక్షణ తదితర అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రావిళ్ల.మునిరాజు నాయుడు,సి.డి.పి.ఓ శాంతి దుర్గ తొట్టంబేడు పిఎసిఎస్ సింగల్ విండో చైర్మన్ భాస్కర్ ముదిరాజ్ సుబ్రహ్మణ్యం చందు మునిరత్నం ఎంఈఓ భారతి, ఎమ్మార్వో భారతి, ఆర్ ఐ సుజాత ,అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా కలెక్టర్ ని జాయింట్ కలెక్టర్ని

మర్యాదపూర్వకంగా కలిసిన యంగ్ ప్రొఫెషనల్స్

వెంకటగిరి నియోజకవర్గం, ఇంచార్జ్ విసీ (సుబ్బరాయుడు శుభోదయం న్యూస్):



తిరుపతి జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇటీవల కొత్తగా నియమించబడిన యంగ్ ప్రొఫెషనల్స్ ఈరోజు జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఐఏఎస్ జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ఐఏఎస్ వారిని మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటికే ఏర్పాటు చేసిన ప్రతి సీవీఏపీ యూనిట్‌కు సంబంధించి ఈ యంగ్ ప్రొఫెషనల్స్‌ను నియమించినట్లు తెలిపారు. వీరి ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో ఐదుగురు సచివాలయ సిబ్బంది భాగస్వామ్యంతో పి4 పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్ షిప్ స్వర్ణ ఆంధ్ర ఏ2047 సంబంధించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు సమన్వయంగా కొనసాగుతాయని పేర్కొన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, యంగ్ ప్రొఫెషనల్స్ నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో సమన్వయంగా పని చేసి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు.ప్రస్తుతం నియమించ బడిన యంగ్ ప్రొఫెషనల్స్ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:చంద్రగిరి నియోజకవర్గం నవీన్ కుమార్ తిరుపతి నియోజకవర్గం రాజశేఖర్ వెంకటగిరి నియోజకవర్గం చెంచయ్య సూళ్లూరుపేట నియోజకవర్గం మురళి శ్రీకాళహస్తి నియోజకవర్గం నాగరాజు గూడూరు నియోజకవర్గం వినయ్ కుమార్ సత్యవేడు నియోజకవర్గం రాజారాం ఈ నియామకాలతో జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని అధికారులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమం

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్ ):



ఏలూరు వన్ టౌన్ పాండురంగ థియేటర్ రోడ్ లో గల శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏలూరు శాసనసభ్యులు శ్రీ బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఏలూరు జనసేన పార్టీ అధ్యక్షులు మరియు విజయవాడ జోన్ ఆర్టీసీ చైర్మన్ శ్రీ రెడ్డి అప్పలనాయుడు మరియు రాష్ట్ర ఎస్సీ సెల్ బోర్డు డైరెక్టర్ శ్రీ దాసరి ఆంజనేయులు మరియు ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ మాజీ చైర్మన్ శ్రీ బొద్దాని శ్రీనివాస్ , టిడిపి నాయకులు కార్యకర్తలు అమ్మవారి భక్తులు ప్రజలు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు

## చింతలపూడి లో మండలస్థాయి క్రీడా పోటీలు నియోజకవర్గ కన్వీనర్ ఫిట్ట వేణు

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్ ):



ఏలూరు జిల్లా చింతలపూడి మండలంలో అన్ని యాజమాన్య పాఠశాలల బాలబాలికలకు చింతలపూడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు 9, 10 తేదీలలో జరిగే ఈ పోటీలకు నూజివీడు ఉపవిద్య శాఖ అధికారి డాక్టర్. పి.స సుధాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించారు, మండల విద్యా శాఖ అధికారి ఎస్. కిరణ్ కుమార్ వాలీబాల్ కోర్టును ప్రారంభించారు, ఈ పోటీలలో గెలిచిన అభ్యర్థులను డివిజన్ స్థాయికి ఎంపిక చేస్తారని కన్వీనర్ వేణు తెలిపారు.

## పంగిడిగూడెం అంగన్వాడి స్కూల్‌కి దాతృత్వ సహాయం

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం పంగిడిగూడెం గ్రామంలోని అంగన్వాడి కేంద్రానికి స్థానిక దాతలు శ్రీ ముల్లపూడి శ్రీను శ్రీ పంపనా శ్రీను దాతృత్వంగా గ్యాస్ స్టౌ మరియు స్కూల్ టేబుల్‌ను అందజేశారు. పిల్లల చదువుకు మరియు అంగన్వాడి సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు మెరుగుపడేలా ఈ సహాయం ఎంతో ఉపయోగ పడుతుందని గ్రామ ప్రజలు పేర్కొన్నారు.అంగన్వాడి టీచర్లు, సిబ్బంది ఈ సందర్భంలో దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. పిల్లల ఆరోగ్యం, విద్యా అభివృద్ధి కోసం ఇలాంటి సహకారం మరింత పెరగాలని వారు ఆకాంక్షించారు.

## ఆడమిల్లి గ్రామంలో ఉద్రిక్తత

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం ఆడమిల్లి గ్రామంలో ఈనెల నాలుగో తారీఖున కరెంటు పోల్ మీద వైర్లు బాగు చేసే క్రమంలో ప్రైవేట్ లైన్మెన్ బోనాల వంశీ అనే వ్యక్తి తీవ్ర గాయాలైన విషయం విదితమే సదరు వ్యక్తిని వెంటనే ఏలూరు ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. అయితే గత మూడు రోజుల నుండి తీవ్రగాయపాలైన వ్యక్తికి సరైన వైద్యం అందించడం లేదని అలాగే దీనికి కారణమైన కరెంటు లైన్ మెన్, మరియు తోట యజమాని వైద్య ఖర్చులకు సరిగా స్పందించడం లేదని బోనాల వంశీ అతని గ్రామానికి చెందిన బంధువులు ఆడమిల్లి గ్రామంలో వంశీకి న్యాయం జరిగేలా చూడాలని అతని కుటుంబానికి అండగా నిలవాలని గ్రామస్తులు రోడ్డుపై లైన్మెన్ మరియు తోట యజమాని వ్యతిరేకంగా రోడ్డుపై బైఠాయించారు.

